www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

| సంపుటి : 13 | సంచిక : 253 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 2,మంగళవారం,డిసెంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 253 | Rangareddy | Editor : Yela.Purushotham | 2, Tuesday, December, 2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం జిల్లా అనుబంధం

## డిసెంబర్ 3న జరిగే శ్రీకాంత చారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్ర

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ చైర్మన్ డా చీమ శ్రీనివాస్**



హైదరాబాద్ డిసెంబర్ 1 (నగరనిజం న్యూస్ )డిసెంబర్ 3న శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అలకాపురి అష్టలక్ష్మి కమాన్ నుండి శ్రీకాంతాచారి విగ్రహం వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో శ్రీకాంత చారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్ర ను నిర్వహిస్తున్నాం. ఈ యాత్రలో ప్రతి ఉద్యమ కారుడు కారుని పాల్గొని విజయ వంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ చైర్మన్ డా చీమ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.సోమవారం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 2 సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు అమలు ప్రారంభం కాలేదు.కెసిఆర్ తెలంగాణ ఉద్యమ కారుల ను నిర్లక్ష్యం చేసినట్లే నేడు రేవంత్ రెడ్డి కూడా నిర్లక్ష్యం చేస్తున్నారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి గారు ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఉద్యమ కారుల ను నిర్లక్ష్యం చేస్తే %ఎిఖితీ% గారికి పట్టిన గతే రేవంత్ రెడ్డి గారికి పడుతుంది అని హెచ్చరిస్తున్నాము . ఉద్యమ కారుల త్యాగాలు తో వచ్చిన తెలంగాణ లో ఉద్యమ కారులను అన్ని రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఉద్యమ కారు లందరు ఐక్యం కావలసిన సమయం వచ్చింది.డిసెంబర్ 9 లోపు ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. 1.వెంటనే ఒక కమిటీ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ కారుల ను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలి. 2. 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ సౌకర్యం హామీల ను వెంటనే అమలు చేయాలి. 3. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమ కారుల కి ప్రాధాన్యత ను ఇవ్వాలి. 4. సంక్షేమ పథకాలు లో 20 శాతం వాటా ఉద్యమ కారుల కి కేటాయించాలని డిమాండ్ చేసారు.పాల్గొన్నవాళ్లు. డా చీమ శ్రీనివాస్ చైర్మన్. సురేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి.నాయకులు.కొండా స్వామి.కొంతము యాదిరెడ్డి జి. దయానంద్ . విష్ణు వర్ధన్. జగన్ యాదవ్. జానకి రెడ్డి. శివ కుమార్ నేత .పుట్నాల కృష్ణ. భాను ప్రకాశ్ రెడ్డి.నవీన్ చారి.

## బీసీ రిజర్వేషన్ల బలోపేతానికి కృషి చేయాలి నూతి శ్రీకాంత్ గౌడ్‌ను కలిసిన బొంగు రఘు గౌడ్





ఎల్బీనగర్, డిసెంబర్ 1, (నగర నిజం) తెలంగాణలో బీసీ కులాల ఐక్యత, అభివృద్ధిని మరింతగా వేగవంతం చేయాలనే దృక్పథంతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంఘం జాతీయ అధ్యక్షులు బొంగు రఘు గౌడ్ సోమవారం రాష్ట్ర బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలకరించారు. ఈ సందర్భంగా బొంగు రఘు గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని కోరారు. తెలంగాణ ఉద్యమం నాటి నుంచే గౌడ కులస్తులు బీసీ హక్కుల కోసం పోరాడుతున్నారని, అలాంటి సముదాయాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వివరించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన సేవా భావం, త్యాగ నిరతి గౌడ కులస్తులకు నిత్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. గౌడ సమాజాన్ని ఉన్నత స్థాయిలో నిలపాలని ఆకాంక్షించిన అరుదైన నాయకుల్లో పాపన్న గౌడ్ ఒకరని కొనియాడారు. యువత పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, సేవా దృక్పథాన్ని అలవర్చుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని రఘు గౌడ్ పిలుపునిచ్చారు.

## పరికిబండ సర్పంచ్ బరిలో ఠాగూర్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్ - నామినేషన్‌కు స్పందన భారీగా



మెదక్ బ్యూరో: మనోహరాబాద్ : పరికిబండ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా ఠాగూర్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ పూల అర్జున్‌తో పాటు గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు ప్రజలు, కార్యకర్తలు, మహిళలు తమ మద్దతు తెలిపి, యువతీ యువకులు భారీగా పాల్గొనడం విశేషం అని గ్రామస్తులు తెలిపారు.

## చెంగిచెర్ల- బొల్లి గూడెం కాలనీల మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం



మేడ్చల్ డిసెంబర్ 1 (నగరనిజం న్యూస్ )బీమేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని చెంగిచెర్ల- బొల్లి గూడెం కాలనీలకు చెందిన మున్నూరు కాపు (పటేల్స్) ల ఆత్మీయ సమ్మేళనం నేడు జరిగింది. ఈ సమావేశానికి చెంగిచెర్ల బొల్లిగూడెం కాలనిలకు చెందినా సుమారు 100 మంది పైగా మున్నూరు కాపులు హాజరైనారు. ఈ సమావేశంలో నూతన సంఘం ఏర్పాటు భవిష్యత్తులో రాజకీయంగా మున్నూరు కాపుల పాత్ర, బవిషత్ ప్రణాళిక పై చర్చించారు త్వరలో మరో సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని ప్రతినిధులు తెలిపారు.

## హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ దినోత్సవ అవగాహన ర్యాలీ, సెమినార్ నిర్వహణ





హయత్‌నగర్, డిసెంబర్ 1, (నగర నిజం): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అవగాహన కార్యక్రమం, ర్యాలీని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల నుండి మదర్ డైరీ సర్కిల్ వరకు ర్యాలీగా తరలిపోతూ ఎయిడ్స్‌పై అవగాహన సందేశాలను ప్రజలకు చేరవేశారు. ర్యాలీ అనంతరం కళాశాలలో జరిగిన అవగాహన సమావేశానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వృక్షశాస్త్ర అధ్యాపకులు డా. ఆర్. యాదగిరి గారు హాజరై ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, వ్యాధి సోకే మార్గాలు, దాని అనర్థాలు, ముఖ్యంగా యువత జాగ్రత్తలు గురించి విద్యార్థులకు వివరించారు. అవగాహనే ఎయిడ్స్‌ను అరికట్టగల ప్రధాన ఆయుధమని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఇందిరా, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా. మధు ధర్మపురి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి. నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఇ. యాదగిరి రెడ్డి, డా. ఎస్. శారదా దేవి, ఎన్ సి సి ఆఫీసర్ డా. ధనరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డా. కే. అనిత, లైబ్రేరియన్ డా. ఏ. దుర్గాప్రసాద్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ సి సి విద్యార్థులు పాల్గొన్నారు.



# హబీబ్ లాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యాలాల మండల కాంగ్రెస్ నాయకులు



ద

నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 1: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హబీబ్ లాల జన్మదినం సందర్భంగా బి బ్లాక్ కాంగ్రెస్ తాండూర్ నియోజక అధ్యక్షులు అనిల్ కుమార్, యాలాల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అయ్యా గాళ్ళ భీమయ్య, నగరేశ్వర దేవాలయ చైర్మన్ సతీష్, శ్రీశ్రీశ్రీ సద్గురు పోట్లీ మహారాజ్ దేవాలయ డైరెక్టర్ నీరటి రామలింగం తదితరులు కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలుతెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని. మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని నాయకులు ఆకాంక్షించారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో బలరాం, ఎల్లప్ప, శ్రీనివాస్, మల్లయ్య, ప్రసాద్, వీరేశం ఉన్నారు.

# టెలివిజన్ కార్యక్రమాలలో ప్రత్యక్ష ప్రదర్శనలు - సమాజంపై ప్రభావం-



కూకట్పల్లి డిసెంబర్ 01,(నగర నిజం ప్రతినిధి) :మానవ మేధస్సు సాధించిన మహోన్నత లక్ష్యం శాస్త్ర సాంకేతిక రంగం అది మానవుని జీవనం కేవలం ఆహారం,వస్త్రాలు, నివాసం సంపాదించుకోవడమే లక్ష్యంగా కొన్ని మిలియన్ సంవత్సరాల పాటు కొనసాగింది. మానవుడు ప్రకృతి శక్తుల పై పూర్తిగా ఆధారపడి జీవితం పట్ల అవగాహన లేకుండా అంతా దైవ మహిమ అని భావించి జీవించాడు. నవీన శిలాయుగం అనంతరం వ్యవసాయం అభివృద్ధి చెందడం,పశు సంపదను తనకు అనుకూలంగా ఉపయోగించకోవడం వల్ల జీవన విధానంలో కొంత మార్పు వచ్చింది. అనంతరం మానవ సమాజాలు ఏర్పడి కుటుంబ వ్యవస్థ, బంధుత్వ వ్యవస్థలు ప్రారంభమయ్యాయి.ఆధునిక మానవుడు శారీరక శ్రమకన్నా మేధస్సును ఎక్కువగా ఉపయోగించుకోవడం వల్ల ఆదిమానవుని కన్నా ఉన్నతమైన జీవనాన్ని గడుపుతూ ఎక్కువ జీవన ప్రమాణ కాలాన్ని అనుభవిస్తున్నాడు. మానవుడు కనుగొన్న అనేక పరికరాలు ఆర్ధిక వ్యవస్థకు దోహదపడ్డాయి. ఆర్థిక సంపద అనంతరం మానసిక ఆనందం కోసం అన్వేషణ మొదలయింది.ఆ ప్రయత్నంలో కనుగొన్న సాదనమే టెలివిజన్.ఒకప్పుడు నాటకాలు, నాటికలు, డ్రామాలు,తోలుబొమ్మలాట, బుర్రకథ, ఓగ్గు కథ లాంటివి నిరక్షరాస్యులకు మానసిక ఆనందాన్ని కలిగించేవి. అక్షరాస్యులు పుస్తకాలు, నవలలు, న్యూస్ పేపర్ల ద్వారా జ్ఞానంతో పాటు మానసిక ఆనందాన్ని పొందేవారు. శాస్త్ర సాంకేతిక రంగంలో జరిగిన ప్రగతి మానవ జీవనాన్ని మరింత సుఖవంతంగా మార్చివేసింది. టెలివిజన్ కార్యక్రమాల ద్వారా విజ్ఞానంతోపాటు ఆనందాన్ని ఇటు నిరక్షరాస్యులు, అటు అక్షరాస్యులు పొందుతున్నారు,ప్రపంచంలో ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగిన క్షణాల్లో తెలుసుకోగలుగుతున్నారు.సంస్కృతీకరణకు సామాజిక వికాసానికి టెలివిజన్ ఒక సాధనంగా ఉపయోగపడుతున్నది అయితే ఈ మధ్య కాలంలో టెలివిజన్ కార్యక్రమాలలో ప్రసారంమవుతున్న రియాల్టీ షోల పై దేశవ్యాప్తంగా ప్రధానంగా చర్చ జరుగుతున్నది.సాధారణంగా టెలివిజన్ కార్యక్రమాలలో ఎక్కువగా రికార్డ్ కార్యక్రమాలను ముందుగా రూపొందించి ప్రసారం చేయడం జరుగుతుంది. వార్తలకు సంబంధించి మాత్రం ఎక్కువగా ప్రత్యక్ష ప్రసారాలు జరుగుతాయి. మారుతున్న కాలానికనుగుణంగా ప్రసారాల్లో కూడా మార్పు వస్తున్నది. కొత్త కొత్త పద్ధతులలో ప్రజలను ఆకర్షించేందుకు వినూత్న కార్యక్రమాలను రూపొందిస్తున్నారు.రియాల్టీషోలో ఒక నాన్-సెలబ్రిటీ ఏదైనా ఒక సన్నివేశానికి తగ్గట్టుగా యాక్షన్ చేయడం జరుగుతుంది. సమాజంలో జరుగుతున్న విషయాలకు సంబంధించిన సన్నివేశం లేదా వినూత్నంగా ఆలోచించి కృత్రిమంగా రూపొందించిన సన్నివేశానికి తగిన విధంగా యాక్షన్ చేసి ప్రేక్షకులను మెప్పించడం జరుగుతుంది. గత కొన్ని దశాబ్దాలుగా టెలివిజన్ కార్యక్రమాలలో మొదట రామాయణ, మహాభారత ఘట్టాలను సీరియల్గా ప్రసారం చేయడం జరిగింది. అనంతరం ప్రాంతీయ భాషల్లో వారి సామాజిక జీవనానికి సంబంధించి ముఖ్యంగా కుటుంబ జీవనానికి సంబంధించిన అంశాలను ఊహాత్మకంగా మరింత పెంచి కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేసేవారు. అయితే మారుతున్న తరం కొత్తగా ఆలోచిస్తుంది కాబట్టి ఈ కార్యక్రమాలకు ఆదరణ క్రమంగా తగ్గిపోతున్నది.రియాల్టీ షోలలో తమ అభిమాన హీరోను చూసుకోవచ్చు వారి యాక్షన్ చూడవచ్చు ఆనందాన్ని పొందవచ్చు కాబట్టి ప్రముఖ హీరోలకు సంబంధించి వారిని అనుకరించే పాత్రలకు ఆదరణ పెరుగుతోంది.సెలెబ్రిటీలను ప్రత్యక్షంగా చూడటం అందరికి సాధ్యం కాదు. కాబట్టి రియాల్టీ షో రూపంలో కొంత వరకు స్వాంతన పొందుతున్నారు. తమ అభిమాన సెలబ్రిటి (హీరో/హీరోయిన్) యొక్క యాక్షన్ను చూడటానికి ఈ షోలు ఉపయోగపడుతున్నాయి.రియాల్టీ షోలలో ఒక ప్రత్యేక సంఘటనకు సంబంధించి భావోద్వేగాలను పరీక్షించటం జరుగుతుంది. అప్పటికప్పుడు ఒక ప్రత్యేక సన్నివేశానికి ఎలా స్పందిస్తారనే విషయాన్ని గమనిస్తారు. ప్రతి రియాల్టీషోలో సాధారణ వ్యక్తిలో దాగివున్న అసాధారణ శక్తి సామర్థ్యాలు, నైపుణ్యాలు వెలుగులోకి రావడం జరుగుతుంది. వీటి వల్ల తమలో దాగి ఉన్న కొత్త కళ బయటికి రావడం వల్ల భవిష్యత్తులో అది ఒక కొత్త ఉపాధికి కూడా ఉపయోగపడవచ్చు. ఇలా నేడున్న అనేకమంది సెలబ్రిటీలలో ఒకప్పుడు రియాల్టీషో ప్రదర్శన ద్వారా గుర్తింపు తెచ్చుకొని సినీ పరిశ్రమలో అవకాశం పొందినవారు ఉండటం గమనించదగ్గ విషయం. మహిళలు ముఖ్యంగా గృహిణులు తమ కళను వెలికితీసుకోవడానికి ఈ షోలు ఒక సాధనంగా ఉపయోగపడుతున్నాయి.గత దశాబ్ద కాలంగా టెలివిజన్ కార్యక్రమాలలో రియాల్టీ షోలు ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. సీరియల్స్ కంటే కూడా ఈ షోలకు ఎక్కువ ఆదరణ అందుతున్నది ప్రతి షో వైవిధ్యభరితంగా ఉండటం వల్ల ప్రేక్షకులు భావోద్వేఘాలకు గురవుతున్నారు. ఫలితంగా న్యూస్ ఛానల్స్ కూడా ఈ షోలను ప్రసారం చేయడానికి ఎక్కువగా ఉత్సాహం చూపుతున్నాయి. వీటి వల్ల రేటింగ్ కూడా పెరిగిపోయి అడ్వర్టయిజ్మెంట్ సంఖ్య కూడా పెరుగుతోంది.రియాల్టీ షోలు ఎక్కువగా చూడటం వల్ల గృహిణులు వాటిని అనుకరించే ప్రయత్నం చేస్తున్నారు. వీటి ప్రభావం వల్ల ప్రేక్షకులు ఊహాత్మక ప్రపంచంలో విహరిస్తున్నారు. షోలో మాదిరిగా నిజ జీవితంలో కూడా ఉంటుందని భ్రమపడి వాస్తవాలను గ్రహించలేకపోతున్నారు. ఈ షోలో చూపిన మాదిరిగా చేయడానికి ప్రయత్నించి ఇబ్బంది పడుతున్నవారు కూడా ఉన్నారు. వీటిని అనుకరించి సాహసాలు చేయబోయి గాయపడ్డవారు అనేకమంది ఉన్నారు. రియాల్టీషోలు ఒక పరిధికి మించి ప్రదర్శించడం వల్ల సమాజం పై మంచికన్నా చెడు ప్రభావం ఎక్కువగా కనపడుతున్నది. వీటిని ఎక్కువగా చూడటం వల్ల గృహిణులు రియాల్టీ షోలో వున్న వారి మాదిరిగా అందంగా తయారుకావడానికి ఎక్కువగా ప్రయత్నించడం, తాము కూడా ఆ విధంగా నిజ జీవితంలో ఉండాలని భావించడం వల్ల ఎక్కువ ఒత్తిడికి గురవుతున్నారు. కొన్నిరియాల్టీ షోలలో ప్రదర్శించే ప్రమాదకరమైన సన్నివేశాలు చూడటానికి బాగానే ఉంటాయి కాని వాటిని అనుకరించడం ప్రమాదకరం ఎందుకంటే ఈ షోలలో ప్రదర్శనలిచ్చే వారికి ప్రత్యేక శిక్షణ, కఠినమైన సాధన ఉంటుంది. కాబట్టి ప్రేక్షకులను మెప్పించే విధంగా యాక్షన్ చేయగలరు కాని సాధారణ వ్యక్తులు అలా చేయాలని ప్రయత్నిస్తే ప్రమాదాలు జరుగుతాయి.మన రాష్ట్రంలో కూడా గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తరాది హిందీ ఛానల్స్లో ఎక్కువగా ప్రసారమవుతున్న రియాల్టీషోల మాదిరిగా కొత్తగా కొన్ని ఛానల్స్ ఈ షోలను ప్రసారం చేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలతో పెద్ద పెద్ద సాహసాలు చేయించడం, వాళ్ళ మానసిక, శారీరక పరిస్థితితో సంబంధం లేకుండా కఠినమైన ప్రదర్శనలు చేయించడం వల్ల వారి పై ఒత్తిడి ఎక్కువై భవిష్యత్లో సమస్యలు తలెత్తే ప్రమాదముందని, చిన్న పిల్లలతో ప్రమాదకరంగా, అసభ్యకరంగా చేపించే రియాల్టీ షోలు పిల్లల హక్కులకు భంగం కలిగిస్తున్నాయని చివరికు మానవ హక్కుల కమిషన్ కూడా పేర్కొనడాన్ని బట్టి ఈ షోలు నిర్వహించే ముందు వాటి స్వభావం, ప్రభావం గురించి అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంత్తైనా వుందని అర్ధమవుతున్నది.ప్రపంచీకరణ ప్రభావం వల్ల ఆధునిక పాశ్చాత్య ప్రభావం భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల పై ఎక్కువగా కనపడుతున్నది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, బంధుత్వ వ్యవస్థ బలంగా ఉన్న మనదేశంలో ఇలాంటి కార్యక్రమాలు చెడు ప్రభావాన్ని చూపే ప్రమాదమున్నదని సామాజిక శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ షోలలో వ్యక్తులు ఇతరులను మెప్పించేందుకు తమ సహజ ప్రవర్తనను అణుచుకోవడం లేదా కొన్నిసార్లు తమ జీవిత భాగస్వామి బలహీనతలను సైతం నిజాయితీగా పబ్లిక్ గా షోలో చెప్పి బహుమతులు పొందినప్పటికీ నిజ జీవితంలో కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నట్లు, (లక్నోలో ఒక వ్యక్తి తన భార్య రియాల్టీ షోలో తన గురించి చెడ్డగా (బలహీనత గురించి చెప్పినందుకు ఆమెను నిర్దాక్షిణ్యంగా హత్య చేయడం) అనేక ఉదాహరణల వల్ల తెలుస్తున్నది.రియాల్టీ షోలు సమాజహితంగా, సామాన్య ప్రేక్షకులకు వినోదాన్ని కలిగించేవిగా,విజ్ఞానాన్ని అందించేవిగా ఉన్నట్లయితే భవిష్యత్లో కూడా వాటికి ఆదరణ పెరుగుతుంది. కేవలం వాణిజ్య పరంగా మాత్రమే చూస్తే వీటి ప్రభావం సమాజం పై మరో విధంగా ఉంటుంది. వీటిని ఎక్కువగా ప్రదర్శించడం వల్ల టెలివిజన్ ఛానల్స్కు వాణిజ్య ప్రకటనలు ఎక్కువగా వచ్చి ఆర్థిక కోణంలో మాత్రమే వీటిని చూడటానికి అవకాశం లేదు. వీటిని ఎక్కువగా వీక్షిస్తున్న గృహస్తులపై వీటి ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. వీటి ప్రదర్శనలో సామాజిక కోణం లోపించకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై మరియు యాజమాన్యంపై ఉంది. అదేవిధంగా ప్రేక్షకులు కూడా ఇలాంటి ఊహాత్మక సన్నివేశాలను నమ్మకుండా వాస్తవంలో జీవించాలి. తెల్లనివన్ని పాలు కానట్లే రియాల్టీ షోలో ప్రదర్శనలు నిజ జీవితంలో జరుగుతాయని, సాధ్యమవుతాయని గుడ్డిగా నమ్మడం శ్రేయస్కరం కాదు. టెలివిజన్ వంటి ప్రసార సాధనాలు ప్రజలను చైతన్య పరచడానికి, వారికి విజ్ఞానాన్ని అందించడానికి ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించడానికి ఉపయోగపడాలి తప్ప పూర్తిగా వాణిజ్య ధోరణిలో ఉండకూడదు. అయితే అన్ని రియాల్టీ షోల వల్ల నష్టం ఉందని చెప్పలేం. కొన్ని షోలు ప్రేక్షకులకు ఉపయోగపడుతున్నాయి.కాబట్టి నియంత్రణతో,సామాజిక బాధ్యతతో వీటిని ప్రదర్శించడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

**డా. పి.హరీష్**
**పర్ఫెక్ట్ అకాడమీ(డైరెక్టర్)**
**హైదరాబాద్.**

# కెపిహెచ్బిలో వైన్ షాప్ పనులను అడ్డుకుని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



కూకట్పల్లి ,డిసెంబర్ 01,(,నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ శిల్పా ఎవిన్యూ,బుద్ధ వర్టెక్స్ కల్వరి టెంపుల్, పరిసర ప్రాంతంలో ఎలాంటి షెడ్డు అనుమతి లేకుండా అనధికారికంగా వైన్ షాప్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడంతో పరిసర ప్రాంత కాలనీ ప్రజలందరూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుని సంప్రదించగా సోమవారం రోజు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు,ప్రజలు అక్కడికి చేరుకుని నిరసన వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎలాంటి అనుమతి లేకుండా 200 ఫీట్స్ రోడ్డులో ప్రజలు నివసిస్తున్న ప్రాంతం మధ్యలో వైన్ షాప్ ఏర్పాటుకు ఎట్లా అనుమతి ఇస్తారని స్వయంగా పనులను అడ్డుకుని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలకు ఇబ్బంది కలిగే ఇటువంటి చర్యలకు పాల్పడితే ప్రజా పక్షాన పోరాటం తప్పదని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.దీంతో కాలనీ అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# హయత్‌నగర్ లెక్చరర్స్ కాలనీలో 'లోటస్ బ్యూటీ కేర్ , వెల్నెస్ ఇన్‌స్టిట్యూట్' ఘనంగా ప్రారంభం





ఎల్బినగర్, డిసెంబర్ 1, (నగర నిజం) హయత్ నగర్ డివిజన్ పరిధి లెక్చరర్స్ కాలనీలో "లోటస్ బ్యూటీ కేర్, (ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్) మరియు వెయిట్ లాస్ ప్లాన్ నేచురల్లీ" ముఖ్యఅతిథిగా "హెర్బల్ లైఫ్ సీనియర్ వెల్నెస్ కోచ్ బి. విజయలక్ష్మి" హాజరై రిబ్బన్ కట్ చేసి సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం, అందం మరియు వెల్నెస్‌కు సహజ పద్ధతుల్లో సేవలు అందించే కేంద్రాలు పెరగడం ఆనందకరమని పేర్కొన్నారు. యువతికి స్వయం ఉపాధి అవకాశాలు కలిగించే ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అందరికీ ఉపయోగపడుతుందని అభినందించారు. నిర్వాహకులు "కే. అనిత చౌదరి" మాట్లాడుతూ, తమ వద్ద అన్ని రకాల బ్యూటీ సర్వీసులు, స్కిన్ %డ% హెయిర్ కేర్, ప్రొఫెషనల్ బ్యూటీ కోర్సులు, హెర్బల్ ఆధారిత వెయిట్ లాస్ ప్రోగ్రాంలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కస్టమర్లకు నాణ్యతతో కూడిన సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, బంధుమిత్రులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దండుపల్లి సర్పంచ్ బరిలో మరాఠీ నాగరాజు - నామినేషన్‌కు భారీ స్పందన



మెదక్ బ్యూరో: నగర నిజం: మనోహరాబాద్ :మండలంలోని దండుపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా మరాఠీ నాగరాజు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిక్షపతి, కుమార్, ఉసిరికపల్లి వెంకటేష్, ఉసిరికపల్లి రాజు, ఖాజా, బండారి సోములు, పొద్దుటూరు వెంకటేష్, బండారి సురేష్, ప్రణయ, అర్జున్, విశ్వాస్, మాజీ వార్డు సభ్యులు భానూరి శ్రీనివాస్ గౌడ్, మరాఠి స్వామి, మరాఠి చంద్రం, భువనేరు బాలయ్య, కోనేరు సురేష్, మరాఠి సుర??? తదితరులు పాల్గొన్నారు. యువత, గ్రామస్థులు భారీ సంఖ్యలో హాజరై నామినేషన్‌కు విశేష స్పందన చూపించారు.

# యువతలో నాయకత్వ లక్షణాలు,ఫిట్‌నెస్ పై అవగాహన పెంపొందించే దిశలో ఉండాలి.

## -జనసేన పార్టీ నాయకులు ప్రేమ కుమార్-



కూకట్పల్లి డిసెంబర్ 01,(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి నియోజకవర్గం లోధా అపార్ట్మెంట్ క్రికెట్ గ్రౌండ్ లో జనసేన నాయకుల యాక్టివ్ ఫిట్నెస్ టెస్ట్ ఆదివారం రోజు ఆటవిడుపు కార్యక్రమాన్ని జనసేన నాయకులు పోలేబోయిన శ్రీనివాస్ నిర్వహించినారు.ఈ క్రికెట్ మ్యాచ్ లకు ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన నాయకులకు ఇలాంటి ఆటవిడుపు కార్యక్రమాలు టీమ్ వర్క్, టీమ్ స్పిరిట్, బాడీ యాక్టివిటీస్ కి, మేనేజ్‌మెంట్, డిసిప్లిన్ మరియు నాయకత్వ లక్షణాలను మరింతగా అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. యువతలో ఫిట్నెస్‌పై అవగాహన పెంచే దిశగా జనసేన నాయకులు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,యువత తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ ప్రజావాణిలో ప్రజలు దోమలు,స్ట్రీట్ లైట్స్ సమస్యపై ఫిర్యాదులు



**-వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలి.**

**-మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్.**

కూకట్పల్లి డిసెంబర్ 01,(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ కార్యాలయం ప్రజావాణిలో ప్రజలు దోమల బెడదాతో అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని,స్ట్రీట్ లైట్స్ సమస్య ఎప్పుడు సమస్యగానే ఉందని వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరించాలని మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి కృష్ణ యాదవ్,ఓబిసి మోర్చా డివిజన్ అధ్యక్షులు గుడికాడ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశాస్తా అయప్ప స్వామి 12వ వార్షికోత్సవ మహా కుంభాభిషేక మహొూత్సవం

## -పాల్గొన జనసేన పార్టీ నాయకులు ప్రేమ కుమార్-



కూకట్పల్లి డిసెంబర్ 01,(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి నియోజకవర్గం ఏవిబి పురంలోని భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల దేవస్థాన ప్రాంగణంలో సోమవారం రోజు జరిగిన మహాశాస్తా అయ్యప్ప స్వామి వారి 12వ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజాలకు కూకట్పల్లి జనసేన పార్టీ ఇంచార్జ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిచారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్,శివ శంకర్,సింమాద్రి,గోవింద్, ప్రసాద్,పులగం సుబ్బు,నారాయణ, ఆనందరావు, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా చెన్నారెడ్డి - ప్రజల్లో ఉత్సాహం



షాద్ నగర్, 1 డిసెంబర్ (నగర నిజం) :కొత్తూరు మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామ ప్రజల గుండెల్లో నిలిచిన చెన్నారెడ్డి ఈసారి సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవడంతో గ్రామ రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మంచితనానికి, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచిన చెన్నారెడ్డిని విద్యార్థులు, గ్రామస్థులు ప్రేమగా 'సార్' అని పిలుస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు విలువలను అందించిన చెన్నారెడ్డి, అధికారం లేకపోయినా గతంలో గ్రామంలో అనేక మంచి పనులు చేస్తూ ప్రజల కష్టాల్లో తోడయ్యారు. గ్రామాభివృద్ధిపై ఆయన చూపిన నిబద్ధతను మల్లాపూర్ ప్రజలు కృతజ్ఞతగా గుర్తుంచుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న ఆశీస్సులు, మద్దతు కలగడంతో చెన్నారెడ్డి అభ్యర్థిత్వానికి మరింత బలం చేకూరింది. ఎమ్మెల్యే సహకారంతో గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు ఆయన చేస్తున్న కృషి గ్రామస్థులను ఆకట్టుకుంటోంది. చెన్నారెడ్డి అభ్యర్థిత్వం ప్రకటించినప్పటి నుంచి గ్రామంలో ఉత్సాహం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా యువత, విద్యావంతులు ఆయన నాయకత్వానికి మద్దతు తెలుపుతున్నారు. "అధికారం లేకపోయినా గ్రామం కోసం ఇంత పనిచేసిన వ్యక్తి సర్పంచ్ అయితే మల్లాపూర్ రూపురేఖలు మారిపోతాయి" అని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో చెన్నారెడ్డిని గెలిపించాలన్న సంకల్పంతో గ్రామస్థులు ఏకతాటిపైకి వస్తుండగా, ఆయన విజయం ఖాయం అనే నమ్మకం మరింత బలపడుతోంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత



ది

జగిత్యాల్ డిసెంబర్ 01(నగర నిజం) జగిత్యాల్ రూరల్ మండలం జాబితాపూర్, ధర్మారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జగిత్యాల్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని , ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.

# కీర్తిశేషులు పోలీస్ కిష్టయ్య 16వ వర్ధంతి వేడుకలు




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ ,1,(నగరనిజం): తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమ తొలి అమరుడు క్రీస్తు శేషులు పోలీస్ కిష్టయ్య 16 వ వర్ధంతి సందర్భంగాగజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గుంటక రాజు ముదిరాజు, పార్టీ అధ్యక్షుడు నవాజ్ మీరా, పార్టీ ఉపాధ్యక్షుడు కదుల్ల ఎల్లేషం, ముదిరాజు మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేశం, ముదిరాజు మాజీ నాచారం డైరెక్టర్ చింత శ్రీనివాస్, ముదిరాజు పార్టీ సీనియర్ నాయకులు ఎల్ల శ్రీనివాస్ ముదిరాజు , కొట్టాల శ్రీనివాస్ ముదిరాజు, గుర్రాల నరేష్ ముదిరాజు, మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ములుగు గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాజు విత్‌డ్రా

## కాంగ్రెస్ నిర్ణయంపై స్పందించిన రాజు



ములుగు మండలం, డిసెంబర్ , 1,(నగర నిజం): ములుగు గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి రాజు తన నామినేషన్‌ను వెనక్కి తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఈ పదవికి మరో అభ్యర్థిని నిర్ణయించడంతో, స్వతంత్ర అభ్యర్థిగా కొనసాగడం సముచితం కాదని భావించినట్టు రాజు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ తనకు మంచి స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చిన నేపథ్యంలో, పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నట్టు రాజు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# మర్కుక్ మండల పలు గ్రామాలలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్





మర్కుక్ మండలం, డిసెంబర్, 1,(నగర నిజం): మండలంలోని పలు గ్రామపంచాయతీ ఎలక్షన్స్ లో భాగంగా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా స్వతంత్రంగా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవడంలో సహాయపడటానికి పోలీసు వారు పాతూరు, పాములపర్తి గ్రామాలలో కవాతు చేయడం జరిగింది. ఇట్టి ప్రోగ్రాంలో గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్, మర్కుక్ ఎస్సై దామోదర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. గ్రామాలలోని ప్రజా ప్రతినిధులతో ప్రజలతో ఎన్నికల నియమావళి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాల గురించి వివరించడం జరిగింది

# చింతలూరు సర్పంచ్ బరిలో అనుపురం వనజ - శ్రీనివాస్ గౌడ్

## -నామినేషన్ కు స్పందన భారీగా







రాయికల్ డిసెంబర్ 01 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చింతలూరు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా అనుపురం వనజ – శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో వారితోపాటు పలువురు వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, విద్యావంతులు, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపి బలపరచడం జరిగింది.

# ఘనంగా తాండూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హబీబ్లాల జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు..**



నగరనిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 1 ::: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హబీబ్లాలా జన్మదినం పురస్కరించుకుని ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలు, శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యకర్తలు మధ్యన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరై.. హబీబ్లాలతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేస్తూ,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అదేవిదంగా ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మురళి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అలీం, సీనియర్ కాంగ్రెస్ సర్దార్ ఖాన్,తాండూర్ మహిళా కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు మాధవిలత, మాజీ కౌన్సిలర్లు నీరజ, పరిమళ, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు, తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ పట్టణంలో పోలీసు కిష్టయ్య 16 వర్ధంతి వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ , 1,(నగరనిజం): గజ్వేల్ పట్టణ చౌరస్తా లో పోలీసు కిష్టయ్య వర్ధంతి సందర్భంగ గజ్వేల్ ముదిరాజ్ సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలిస్ కిష్టయ్య చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టి నుంచి గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు తూంకుంట నర్సారెడ్డి,బిజెపి నాయకులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజి చైర్మన్ గాడిపల్లి బాస్కర్, గజ్వేల్ ముదిరాజ్ సంఘం నుంచి గుంటుకు శ్రీనివాస్ ముదిరాజ్ . ఈ సందర్భంగా మాట్లాడుతు తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కిష్టయ్య తెలంగాణ రాష్ట్రం సిద్ధించలనె అకాంక్షతొ తన సర్వీసు రివాల్వర్ తొ కాల్చుకొని ఆత్మబలిదానం చేసుకోవడం జరిగింది. ఇలాంటి తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు చెందిన కిష్టయ్య విగ్రహాన్ని రాష్ట్రంలో నెలకొల్పాలని మరియు అతను కామారెడ్డి జిల్లా వాస్తవ్యుడు,మరియు అతను ఒక కులానికి చెందిన వ్యక్తిగ కాకుండ ,ప్రత్యేక రాష్ట్రం కోసం అమరుడైనందున అతని త్యాగాన్ని గుర్తించి అ జిల్లా కు అతని పేరు పెట్టాలని ప్రభుత్వాలను కోరడం జరిగింది పుష్పాంజలి ఘటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సర్ధార్ ఖాన్ ,నక్క రాములు గౌడ్ ,మథిన్ ,సమీర్ ,గాడిపల్లి శ్రీనివాస్,శివులు జంగం రమేష్ గౌడ్ ,ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు పిట్ల ఆంజనేయులు, కొట్టాల శ్రీనివాస్, చింతశ్రీనివాస్, గుంటుకు బిక్షపతి,గుంటుకు మల్లేశం ,గుంటుకుపెదరాజు, గుంటుకు సామి,గుంటుకు రమేష్, కేశమైన బాస్కర్, చిక్కుడు రాజు ,కాళ్ళ బాను,ఉప్పరియాదగిరి, పల్లిపహడ్ కనకయ్య, పిట్ల సతీష్,గుండడి విజయ్,కండ్లకోయ శ్రీను , తలారి పాపయ్య,ప్రెజ్నాపూర్ రొట్టెల శ్రీనివాస్, కదుల్ల దేవేందర్ ,కదుల్ల యెల్లెశం,శ్రీరామ్ క్రిష్ణ, అర్ ఆర్ కాలనీ ముదిరాజ్ లు పాల్గొనడం జరిగింది

# ఉమ్మడి పాలమూరు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం

**స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులను గ్రామాలను అభివృద్ధి చేసే నాయకులను ఎన్నుకోండి**

**తెలంగాణను అభివృద్ధిలో దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యంగా**

**బహిరంగ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**









మహబూబ్నగర్ జిల్లా నగర నిజం డిసెంబర్1(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)ఉమ్మడి జిల్లా పాలమూరులోని నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని శ్రీశ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు పాల్గొని మక్తల్ పట్టణంలోని పళ్ళు అభివృద్ధికి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం జరిగింది అనంతరం వనపర్తి జిల్లా ఆత్మకూరు పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. రూ.15 కోట్ల వ్యయంతో ఆత్మకూరు నగర అభివృద్ధి పనులకు, రూ.15 కోట్ల వ్యయంతో అమరచింత నగర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో రూ.22 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటరు భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పి. జె.పి క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కె. అరవింద్ ప్రసాద్ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కు పూల బోకె ఇచ్చి స్వాగతం పలికగాఅర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మక్తల్ నియోజకవర్గం లో మంత్రి వాకేటి శ్రీహరి ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసాదిం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, వనపర్తి జిల్లా ఎస్పీ డి. సునీత,ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్, ఇతర నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ అందుకున్న అత్తెల్లి స్పందన బాలేష్

## గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 1 ,(నగర నిజం): గజ్వేల్ వాస్తవ్యులు అత్తెల్లి స్పందన బాలేష్ గుప్త గణపతి సచ్చితానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు.ఈ సందర్భంగా స్పందన బాలేష్ దంపతులు మాట్లాడుతూ భగవద్గీతలోని దాదాపు 700 శ్లోకాలు కంఠస్థంగా పటించి వేద పండితుల ఆధ్వర్యంలో ఇటీవల ఆన్లైన్లో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా శ్రీ సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగిందని అన్నారు.స్వామివారు మమ్మల్ని మా కుటుంబ సభ్యులను ఆశీర్వదించడం సంతోషంగా ఉందని భగవద్గీత పారాయణం వల్ల మానసిక ప్రశాంతతో పాటు, పుణ్యం లభిస్తుందని అన్నారు

# ముపిప్పరెడ్డిపల్లిలో 5వ వార్డుకు సాధు సత్యనారాయణ నామినేషన్



**మెదక్ బ్యూరో : నగర నిజం::మనోహరాబాద్ మండలంలోని ముపిప్పరెడ్డిపల్లి గ్రామంలో 5వ వార్డు సభ్యునిగా సాధు సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేసుకున్నారు అని గ్రామస్థులు తెలిపారు.**

# సిర్పూర్ కగజ్ నగర్ పేపర్ మిల్లును సందర్శించిన రైతులు



రాయికల్ డిసెంబర్ 01 (నగరం నిజం) జగిత్యాల జిల్లా రాయికల్, కోరుట్ల మండలం మోహన్ రావు పెట్ గ్రామ రైతులు , సిర్పూర్ కాగజ్నగర్ పేపర్ మిల్లును సందర్శించారు. ఈ పర్యటంలో భాగంగా నీలగిరి, సరుగుడు, సుబాబుల్, జామాయిల్ తోటల పెంపకంపై పేపర్ మిల్ ఫీల్డ్ ఆఫీసర్ లింగంపల్లి రాజేష్ (రాయికల్) రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.... రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు కింద తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి, ఆదాయం వచ్చే సాగుపై ఆసక్తి పెంచుకోవాలన్నారు.

# మనోహరాబాద్‌లో రూ.5 లక్షల నగదు స్వాధీనం -ఎన్నికల తనిఖీల్లో పోలీసులు పట్టివేత

మెదక్ బ్యూరో: నగర నిజం: ఎన్నికల ఆచరణ నియమావళి అమలు నేపథ్యంలో తూప్రాన్ సర్కిల్ సీఐ, మనోహరాబాద్ ఎస్సై మరియు ఐడి పార్టీ సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా బైక్‌పై ప్రయాణిస్తున్న కుచారం గ్రామానికి చెందిన మనోజ్ కుమార్‌ను కల్లకల్ వద్ద అడ్డుకున్నారు. తనిఖీలో చట్టబద్ధ ఆధారాలు లేని రూ.5,00,000 నగదు లభ్యమైంది.అక్కడిక్కడే పంచనామా చేసి, నగదును సీజ్ మెమోతో నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యల కోసం టూప్రాన్ ఆర్డీవోకు అప్పగించారు.ఎన్నికల నియమావళి అమలులో భాగంగా ఇటువంటి తనిఖీలు కొనసాగుతున్నట్లు తూప్రాన్ సర్కిల్ పోలీసులు తెలిపారు.

# నర్సప్పగూడలో సర్పంచ్ బరిలో కోడిచేర్ల రాజేశ్వరి శ్రీనివాస్



షాద్ నగర్, 1 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండలంలోని నర్సప్పగూడలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయాలు హీటెక్కాయి. సర్పంచ్ పదవికి కోడిచేర్ల రాజేశ్వరి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామంలో ఎన్నికల వాతావరణం కాసేపట్లోనే కిక్కిరిసింది.బీసీ మహిళ రిజర్వేషన్ కేటగిరీలో ఈసారి పోటీ చేస్తున్న రాజేశ్వరి గతంలో తన భర్త శ్రీనివాస్ సింగిల్ విండో డైరెక్టర్ గా గ్రామానికి సేవలందించారు. సింగిల్ విండో డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవంతో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. ఇంకా పూర్తి చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చాలానే ఉన్నాయని, ప్రజల ఆశీర్వాదాలతో మరోసారి విజయం సాధించి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.నర్సప్పగూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, అనుచరులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో ఉత్సాహాన్ని నింపారు. దీతో అయ్యవారిపల్లిలో ఎన్నికల పోరు మరింత ఆసక్తికరంగా మారింది.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ , దిశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..

## తాండూర్ లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం









నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 1:::తాండూర్:ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ , దిశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ర్యాలీని తాండూరులోని జిల్లా ఆసుపత్రి ఆవరణలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీని జిల్లా ఆసుపత్రి నుంచి వినాయక చౌక్ కూడలి వరకు నిర్వహించడం జరిగింది. ర్యాలీలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిటిసి, ఆర్ట్ సెంటర్ సిబ్బంది, దిశా స్వచ్ఛంద సంస్థ వాలంటీర్లు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తూ హెచ్ఐవి, ఎయిడ్స్ అవగాహన ప్లే కార్డ్స్ పట్టుకొని ఎయిడ్స్ వ్యతిరేక, అవగాహన నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం జిల్లా ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లు, సాధారణ ప్రజలు , ఆశా కార్యకర్తలతో అవగాహన సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి తో పాటుగా, హెచ్ఐవి ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, తాండూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జయప్రసాద్, తాండూరు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వినయ్ కుమార్ , ఏఆర్టీ కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సమీయుల్లా ప్రసంగించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేస్తారని, జిల్లాలో ఐదు ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్స్ ఉన్నాయని, జిల్లాలో రెండు హెచ్ఐవి, ఎయిడ్స్ చికిత్స కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 3800 మంది హెచ్ఐవికి చికిత్స పొందుతున్నారని, గత సంవత్సరాలతో పోలిస్తే హెచ్ఐవి కేసుల సంఖ్య క్రమంగా తగ్గుతుందని తెలిపారు.గర్భవతి అయిన ప్రతి స్త్రీకి హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామని, ఈ సంవత్సరం తాండూర్ ఎంసిహెచ్ సెంటర్ లో హెచ్ఐవి పాజిటివ్ ఉండి గర్భం దాల్చిన ఇద్దరికీ సురక్షితంగా ప్రసవం చేశామని అన్నారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచిన కుల్కచర్ల, పట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, తాండూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రశంస పత్రాలు అందజేశారు. అదేవిధంగా హెచ్ఐవి ఎయిడ్స్ పై 10 ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన నిర్వహించి ఉత్తమ రచయితలకు ప్రశంసా పత్రము , బహుమానం అందజేసారు.అంతేకాక హెచ్ఐవి ఎయిడ్స్ నిర్ధారణ, నివారణ, అవగాహన కొరకు ఉత్తమ పనితీరు కనబరిచిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వాలింటిర్లకు ప్రశంసా పత్రము, జ్ఞాపిక అందించారు.ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, దిశా స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ డానియల్ , ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది , వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మనబోలు జడ్.పి.హెచ్.ఎస్ 1990-91 బ్యాచ్ రియూనియన్ 35 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





ఎల్బినగర్, డిసెంబర్ 1, (నగర నిజం) నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం అమ్మనబోలు గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 1990–1991 విద్యాసంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత హర్షోత్సాహాలతో అంగరంగ వైభవంగా జరిగింది. మూడు దశాబ్దాలకు పైగా అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు పరస్పరం ఒకరినొకరు పలకరించుకుంటూ, పాత జ్ఞాపకాలను తిరిగి గుర్తుచేసుకుంటూ సంతోషంలో మునిగిపోయారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ కలయిక సాధ్యమైందని ఆనందంతో వారు తెలిపారు. “మనందరిలోని ప్రేమ, ఆప్యాయత, మళ్లీ కలుసుకోవాలన్న కోరికే ఈ విజయవంతమైన సమ్మేళనానికి ప్రధాన కారణం. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా అందరం కలిసి ఉండాలని కోరుకుంటున్నాం” అని నిర్వాహకులు పేర్కొన్నారు.ద

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## గెలుపు కాదు మార్పే లక్ష్యం: గోవింద్ కవిత కర్ణప్ప




షాద్ నగర్, 1 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండలంలోని నర్సప్ప గూడ గ్రామంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోవింద్ కవిత కర్ణప్ప గ్రామ ప్రజలను పలకరించారు. గ్రామ అభివృద్ధి కోసం మార్పు అవసరమని, అందుకు తాను సర్పంచ్ అభ్యర్థిగా నిలబడ్డానని తెలిపారు.ఒక్కసారి ఓటు వేస్తే గ్రామానికి కొత్త మార్గం సుగమం కానుందని, గెలిపించమని ఆమె గ్రామస్తులను కోరారు. గెలుపు కోసం కాదు, మార్పు కోసం తమ మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరుతూ గోవింద్ కవిత ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## తాండూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి







నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 1::వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హబీబ్ లాల జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేయించి ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, యువ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధక్షులు హబీబ్ లాల జన్మదినం సందర్బంగా

### రక్తదానం చేసిన సయ్యద్ గౌస్ లాల





నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 1::వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హబీబ్ లాల జన్మదినం పురస్కరించుకుని కింగ్స్ పాలస్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్బంగా యువకులు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గౌస్ లాల శిబిరంలో రక్త దానం చేశారు.అనంతరం జిల్లా అధికారులు సిబ్బంది , చేతుల మీదుగా ధ్రువ పత్రాన్ని అందుకున్నారు.

## వ్యక్తి ఆరోగ్యమే దేశ సౌభాగ్యం - ఆరోగ్య భారతి సంఘటన్ కార్యదర్శి కుమారస్వామి

శంషాబాద్ మధురానగర్ లోని శ్రీ శారద విద్యా మందిర్ స్కూల్లో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుక

ఆరోగ్య భారతి జిల్లా బాధ్యుడు మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆరోగ్య భారతి రాష్ట్ర, జిల్లా నేతలు కుమారస్వామి తో పాటు డాక్టర్ సంతోష్

ఆరోగ్య సూత్రాలపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన కుమారస్వామి, డాక్టర్ సంతోష్





రాజేంద్రనగర్,డిసెంబర్ 1(నగరనిజం ప్రతినిధి):దేశం సౌభాగ్యంగా ఉండాలంటే వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆరోగ్య భారతి సంఘటన్ కార్యదర్శి కుమారస్వామి సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని పరిమితంగా తీసుకుంటే మనిషి ఆయురారోగ్యాలతో ఉంటాడని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం నాడు ధన్వంతరి జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి మధురానగర్ కాలనీ లోని శ్రీ శారద విద్యా మందిర్ పాఠశాలలో స్కూల్ కరెస్పాండెంట్ మరియు ఆరోగ్య భారతి జిల్లా బాధ్యుడు మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆరోగ్య భారతి సంఘటన్ కార్యదర్శి కుమారస్వామి తో పాటు ఆరోగ్య భారతి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, శంషాబాద్ అమృత హాస్పిటల్స్ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన కుమార స్వామి..... ప్రతి ఒక్కరూ తమా ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. ప్రకృతి సహజ సిద్ధమైన ఆహారాన్ని తీసుకుంటే ఎంతో మంచిదన్నారు. తీసుకునే ఆహారం సీజనల్ మరియు రీజినల్ అయి ఉండాలని కుమారస్వామి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. నేటి సమాజంలో చాలామంది ప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని కాకుండా జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారని, దీనివల్ల రోగాలు కొని తెచ్చుకుంటున్నారని కుమారస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే వ్యాయామంతో పాటు ప్రకృతి సహజసిద్ధమైన ఆహారానికి అలవాటు పడాలని సూచించారు.

### జంక్ ఫుడ్ కు దూరంగా ఉండండి - డాక్టర్ సంతోష్

శంషాబాద్ కు చెందిన అమృత హాస్పిటల్స్ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్, రంగారెడ్డి జిల్లా ఆరోగ్య భారతి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ.... విద్యార్థులు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. నిత్యం జంక్ ఫుడ్ తినడం వల్ల ఆరోగ్యాలు పాడైతాయని ఆయన హెచ్చరించారు. బజారులో దొరికే జంక్ ఫుడ్ అధిక రోజులు నిల్వ చేసి ఉండడం తో పాటు ప్యాకింగ్ ఫుడ్ తినడం వల్ల పసిపిల్లలు అనేక రోగాల బారిన పడాల్సి వస్తుందని డాక్టర్ సంతోష్ హెచ్చరించారు. జంక్ ఫుడ్ కారణంగా సమాజంలోని చాలామంది చిన్నారులు వివిధ రకాల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తమ ఆరోగ్యాలను కాపాడుకోవడానికి విద్యార్థులు ప్రతిరోజు వ్యాయామం, యోగా, ధ్యానం తో పాటు మంచి ఆహారాన్ని తీసుకోవాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఆహారపు అలవాట్లు మార్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునని డాక్టర్ సంతోష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు బలంగా ఎదగాలంటే పుష్టి కార్యమైన ఆహారం తీసుకోవడంతో పాటు బాగా చదవడం, ప్రతిరోజు ఆటలు ఆడడం, సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలని డాక్టర్ సంతోష్ కుమార్ సూచించారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య భారతి రంగారెడ్డి జిల్లా బాధ్యుడు, శ్రీ శారద విద్యా మందిర్ స్కూల్ కరస్పాండెంట్ మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు సంధ్య, మనీషా, అప్సర్, రమాకుమారి, అపర్ణ, ఆసియా, దౌలత్, అఖిల, రాణి, దివ్య, పావని, రాజేష్, స్వాతి, శోభ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీచర్ సిటీలో జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు డిమాండ్





సమాచార శాఖ భవన్, 1 డిసెంబర్, (నగర నిజం) : ఫీచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలని టీ డబ్ల్యూజర్నలిస్ట్ ఫెడరేషన్, ఎటి డబ్ల్యుజె సంఘాల ఆధ్వర్యం లో ఈ రోజు సమాచార శాఖ భవన్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. జర్నలిస్టులు పెద్దసంఖ్యలో హాజరై తమ గోడును ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతూ ధర్నాలో నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనలకు సంబంధించిన బిల్లులు చెల్లింపులు పెండింగ్ లో ఉన్నాయని, ఆర్థికశాఖకు తగిన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా మూడు నెలలకోసారి అక్రెడిటేషన్ కార్డు పొడిగించి అసలు పునరుద్ధరణ చేయకుండా సమాచారశాఖ తప్పించుకుంటోందని విమర్శించారు.చిన్న మధ్య తరహా పత్రికలకు ఎం ప్యానెల్ మెంట్ ఇవ్వడం జరగడం లేదని, అర్హులైన జర్నలిస్టులకు పింఛన్ పథకం అందించాలనీ ఫెడరేషన్ అధ్యక్షులు మామిడి సోమయ్య, ముఖ్యకార్యదర్శి డాక్టర్ అంజిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఖమ్మం సభలో సమాచార శాఖ మంత్రి సూచనలు కోరినా అమలు కాలేదని, జర్నలిస్టుల సూచనలు బుట్టా దాఖలు చేసినట్లయ్యిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసి జర్నలిస్టులు కోరిన భూముల పంపిణీపై మొండి వైఖరి చూపిందని విమర్శలు వినిపించాయి. ఈసారి అయినా ముఖ్యమంత్రి ముందుకు వచ్చి సాధ్యమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సమాచార శాఖ సంయుక్తదర్శకుడికి డిమాండ్ల జాబితా అందజేశారు.ఈ ధర్నాలో పులిపల్పుల ఆనందం, మురళీధర్ రావు, ఎర్రమిల్లి రామారావు, యం శివభాస్కర్ రెడ్డి తోపాటు పలు జిల్లాల జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## -భారత పౌరులకు భగవద్గీతే ప్రామాణికం -

# మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి

గీత నేర్చుకో.... రాత మార్చుకో అన్న నానుడిని అందరూ గుర్తెరగాలని సూచన

శంషాబాద్ లోని శ్రీ శారద విద్యా మందిర్ స్కూల్ లో ఘనంగా గీతా జయంతి వేడుకలు

విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన స్కూల్ కరస్పాండెంట్ దేవేందర్ రెడ్డి





రాజేంద్రనగర్,డిసెంబర్1(నగరనిజం ప్రతినిధి):భారతదేశంలోని పౌరులందరికీ భగత్ భగవద్గీతే ప్రామాణికమని శంషాబాద్ లోని శ్రీ శారదా విద్యా మందిర్ స్కూల్ కరస్పాండెంట్, ఆరోగ్య భారతి రంగారెడ్డి జిల్లా బాధ్యుడు మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. గీత నేర్చుకో... రాత మార్చుకో అనే నానుడిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన సూచించారు. సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి మధురానగర్ కాలనీ లోని శ్రీ శారదా విద్యా మందిర్ స్కూల్ లో గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన స్కూల్ కరెస్పాండెంట్, ఆరోగ్య భారతి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి..... భగవద్గీత ఒక ప్రామాణిక గ్రంథం అని వ్యాఖ్యానించారు. కుల మత వర్గ విభేదం లేకుండా దేశంలోని సకల మానవాళి ఆచరించదగిన పవిత్ర గ్రంథం భగవద్గీత అని ఆయన పేర్కొన్నారు. స్వామి వివేకానందుడి నుండి మొదలుకొని దివంగత భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వరకు మహనీయులందరూ భగవద్గీతను ఒక పవిత్ర గ్రంథం గా భావించి ప్రామాణికంగా తీసుకున్నారని దేవేందర్ రెడ్డి గుర్తు చేశారు.విద్యార్థులంతా భగవద్గీతను పవిత్ర గ్రంథంగా భావించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు భగవద్గీతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు సంధ్య, మనీషా, అప్సర్, రమాకుమారి, అపర్ణ, ఆసియా, దౌలత్, అఖిల, రాణి, దివ్య, పావని, రాజేష్, స్వాతి, శోభ, శ్రీనివాస్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## అనకాపల్లి బెల్లం రుచులలో స్వచ్ఛమైన ఆర్గానిక్ బెల్లంతో తయారు చేయబడిన ఫుడ్ ఐటమ్స్ లభ్యం





కూకట్పల్లి/నగర నిజం : కూకట్పల్లి ప్రశాంత్ నగర్ ఐడిపిఎల్ లోని క్రాంతి ట్రాన్స్పోర్ట్ పక్కన ఎస్. శ్రీనివాసరావు, అస్రిత నేతృత్వంలో ఏర్పాటు చేసిన అనకాపల్లి బెల్లం రుచులలో స్వచ్ఛమైన ఆర్గానిక్ బెల్లంతో తయారు చేయబడిన తెలుగు సాంప్రదాయ నేతి ఉత్పత్తులు లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద బెల్లంతో తయారుచేసిన అన్ని అన్ని రకాలైన బెల్లంతో తయారుచేయబడిన లడ్లు మునగాకు లడ్డు, విప్పపువ్వు లడ్డు, కొర్ర అరిసలు, నువ్వుల లడ్డు, హెమగ్లోబిన్ లడ్డు, గోంద్ అవిశ గింజల లడ్డు, బయోటిన్ లడ్డు, విటమిన్ బి 12 తవడు లడ్డు, బెల్లం పొడి, బెల్లం గువ్వలు, అన్ని రకాలైన కారంపొడులు నేరేడు గింజల కారంపొడి తిప్పతీగ కారంపొడి నల్లేరు కారంపొడి, బెల్లం మామిడి తాంద్రా, అవిశ గింజల మరమరాల లడ్డు విక్రయిస్తున్నట్లు తెలిపారు. అయితే 6 తరాల నుండి అనకాపల్లి బెల్లంతో తయారు చేయబడిన వంటకాలను ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. అనకాపల్లిలో గత 15 ఏళ్ల నుండి ప్రజలకు తమ సేవలను అందిస్తున్నామని, హైదరాబాద్లో ఆరు నెలల నుండి ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి అన్ని వస్తువులను అక్కడే తయారుచేసి ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా షుగర్ నివారించాలనే ఉద్దేశంతో ఇప్పటివరకు ఎవ్వరూ ఈ విధంగా ఆరోగ్యకరమైన ఉత్పత్తులను ప్రజలకు అందించలేదని కానీ మేము ఇక్కడ ఈ అనకాపల్లి బెల్లం రుచులు ప్రారంభించి ప్రజలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనికి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఫ్రాంచైజీ, ఆర్డర్ల కొరకు 91774 44475, 78422 02116, 7995896999 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.

## వరంగల్‌లో ఘనంగా అనకాపల్లి బెల్లం రుచులు నూతన బ్రాంచ్ ప్రారంభం



వరంగల్/నగర నిజం : వరంగల్ లోని ఎ.ఎస్.ఎం కాలేజ్ జంక్షన్ దగ్గర ఫోర్ట్ రోడ్డు లో అనకాపల్లి బెల్లం రుచులు తమ నూతన బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వరంగల్ ప్రజలకు అనకాపల్లి బెల్లం రుచులు అందించాలనే ఉద్దేశంతో ఇక్కడ అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. మావద్ద స్వచ్ఛమైన ఆర్గానిక్ బెల్లంతో తయారు చేయబడిన తెలుగు సాంప్రదాయ నేతి ఉత్పత్తులు లభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులు ముఖ్యంగా డయాబెటిస్ ఫ్రీ అంటే షుగర్ ఉన్న వాళ్ళు కూడా తమ ఉత్పత్తులను ఆస్వాదించవచ్చని అన్నారు. ఆరోగ్యానికి ఎంతో మంచి చేసే మా అనకాపల్లి బెల్లం రుచులను ఈ పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9133610290, 9515256360 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.

NN
NEWS
నగరనిజం